


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com
ఫోన్ : 0891-2844000

అక్టోబర్ 30 - నవంబర్ 5, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 36 | పేజీలు : 10


## ప్రజలభాగస్వామ్యంతో ప్రజాస్వామ్యం బలోపేతం



**జ్ఞానాన్ని పెంచుకోవడం, పంచుకోవడం యువత నేర్చుకోవాలి**

**భారత పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు**

**ఏయూ న్యూస్, (అక్టోబర్ – నవంబర్) :** ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన జి.ఎం.సి బాలయోగి ధర్మ నిధి ప్రసంగంలో ఆయన 'పార్లమెంటరీ డెమక్రసీ' అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎం.వెంకయ్య నాయుడు మాట్లాడుతూ తాను, బాలయోగి ఏయూ న్యాయ కళాశాల నుంచి ఎదిగి రాజ్యసభ,లోక్‌సభలకు అధ్యక్ష స్థానాలలో నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. బాలయోగి ఎంతో మృదుస్వభావిగా ఉంటూ సభను నడిపించిన విధానం గుర్తుచేసుకున్నారు. జి.ఎం.సి బాలయోగితో తనకున్న అనుబంధం, తాను పుట్టి పెరిగిన కోనసీమ ప్రాంత అభివృద్ధికి బాలయోగి పడ్డ తపన, చేసిన కృషిని వివరించారు. చట్టసభల్లో అడిగిడే వారు తమ ప్రవర్తన, మాటతీరును ఎంతో హుందాతనంగా నిలుపుకోవాలన్నారు. చట్టసభల్లో జరుగుతున్న కొన్ని సంఘటనలు ప్రజలు చూస్తున్నారని, వీటిని వారు వ్యతిరేకిస్తున్నారన్నారు. పార్టీలు సైతం తమ సభ్యులకు ప్రత్యేక నియమావళిని రూపొందించాలని సూచించారు. విద్యా సంస్థలు సెంటర్

తరువాయి 3 లో




## ప్రధాని బహిరంగ సభకు ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్ వేదిక

**పరిశీలించిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**



**ఏయూ న్యూస్, (అక్టోబర్ – నవంబర్) :** ఈ నెల 12 వ తేదీన విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండులో నిర్వహించ తలపెట్టిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు సంబంధించి ఏర్పాట్లను రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుతో కలిసి అధికారులతో చర్చించారు. అధికారులకు పలు సూచనలు చేస్తూ బహిరంగ సభకు సంబంధించిన పనులు యుద్ధప్రాతిపదికన జరగాలని అన్నారు. సభా ప్రాంగణం చదును చేసేందుకు, అవసరమైన చోట మట్టిని నింపేందుకు కావలసిన వాహనాలు సమకూర్చుకొని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ మెయిన్ గ్రౌండుతో పాటు పార్కింగ్ కోసం సమీపంలో ఖాళీ ప్రదేశాలు త్వరితగతిన సిద్ధం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున్, జీవీఎంసీ కమీషనర్ రాజాబాబు, పోలీస్ కమీషనర్ శ్రీకాంత్, ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి, ఇతర శాఖల ఉన్నతాధికారులతో సభ ఏర్పాట్లకు సంబంధించి చర్చించి పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ అడారి అనంద్, ఇతర నేతలు, పోలీస్, జీవీఎంసీ, ఇతర పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మరోవైపు బహిరంగ సభకు సంబంధించి ఇప్పటికే పనులు మొదలయ్యాయి.

## భారత్‌తో ఆస్ట్రేలియాకు బలమైన దౌత్య సంబంధాలు

**ఏయూను సందర్శించిన ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సారా కిర్లేవ్**




**ఏయూ న్యూస్, (అక్టోబర్ – నవంబర్) :** భారత దేశంలో బలమైన దౌత్యసంబంధాలను ఆస్ట్రేలియా కలిగి ఉందని ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సారా కిర్లేవ్ అన్నారు. మంగళవారం ఆమె ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డితో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఆస్ట్రేలియా విశ్వవిద్యాయాలలో కలసి పనిచేయడానికి ఇటీవల జరిగిన చర్చలు తదితర అంశాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వివరించారు. ఏయూలో ఇప్పటికే జపనీస్ కార్నర్, అమెరికన్ కార్నర్ ఏర్పాటు అయ్యాయని, ఇదే తరహాలో ఆస్ట్రేలియా కార్నర్‌ను సైతం ఏర్పాటు చేయాలని ఏయూ వీసీ ప్రతిపాదించారు. ఏయూలో దశాబ్ధాలుగా సార్క్ అధ్యయన కేంద్రం నిర్వహిస్తున్నామన్నారు. బలమైన మెరైన్ లివింగ్ రిసోర్సెస్, సివిల్ ఇంజనీరింగ్, మెరైన్ ఇంజనీరింగ్, నేవల్ ఆర్కిటెక్చర్ విభాగాలు ఉన్నాయన్నారు. విశాఖ నగరం ప్రత్యేకతలు, విశిష్టతలను ఆస్ట్రేలియా ప్రతినిధులకు వివరించారు. రక్షణ రంగాల ఉద్యోగులకు తాము నిర్వహిస్తున్న సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ పనితీరు, విధివిధానాలను అతిధులకు తెలియజేశారు. అకడమిక్ సెనేట్ మందిరంలో 'ఇండో పసిఫిక్

తరువాయి 4 లో

## ఏపీకి అభినందనలు

**ఆంగ్ల భాషను అందరికీ చేరువ చేస్తున్న**

**ఆంధ్ర ప్రదేశ్‌లో సందర్శించిన తొలి విశ్వవిద్యాలయం ఆంధ్రా యూనివర్సిటీ**

**ఏయూను సందర్శించిన అమెరికన్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్**




**ఏయూ న్యూస్, (అక్టోబర్ – నవంబర్) :** ఆంగ్లభాషను అందరికీ చేరువ చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమని అమెరికన్ కాన్సుల్ జనరల్ (హైదరాబాద్) జెన్నిఫర్ లార్సన్ అన్నారు. భారతీయ విద్యార్థులకు అమెరికా అందిస్తున్న ఆంగ్ల భాష శిక్షణ తరగతుల ప్రగతిని పరిశీలించడానికి విచ్చేసిన ఆమె సోమవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీలో తాను సందర్శించిన తొలి విశ్వవిద్యాలయం ఏయూ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ గ్రామీణ ప్రాంతాలకు సైతం ఆంగ్ల భాషను చేరువ చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కొన్ని రోజుల

తరువాయి 4 లో




# ప్రతిభా వంతులకు నిలయం ఆంధ్రవిశ్వవిద్యాలయం

## డాక్టర్ దుగ్గిరాల మోసెస్ నథానియల్

డైరెక్టర్ నేట్ పెట్రోలియం డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఎల్ఎల్‌పి నావీ ముంబాయి ఇండియా







డాక్టర్ దుగ్గిరాల మోసెస్ నథానియల్
డైరెక్టర్ నేట్ పెట్రోలియం డవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఎల్ఎల్పి నేవీ ముంబై, ఇండియా

**ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులను ఎంతో మంది మేధావులను ప్రపంచ వ్యాప్తంగా సమాజానికి పరిచయం చేసింది. వారు ఉన్నత ఉద్యోగాల్లోను రాజకీయ ప్రముఖులగాను, శాస్త్రవేత్తలుగాను, వ్యాపార వేత్తలుగాను, సామాజిక సేవకులుగాను పేరు ప్రఖ్యాతులు సంపాదించి మంచి ప్రతిభా వంతులుగా ఎదిగారు. అటువంటి వారిని ఏయూ లుక్స్ వారం వారం పరిచయం చేస్తుంది. ఏయూ లో జియోఫిజిక్స్ ఎంఎస్సీ టెక్ 1975-78 లో డాక్టర్ డి. మోసెస్ నథానియల్ చదివారు. వారి గురించి ఈ వారం పూర్వ విద్యార్థితో ఒకమాట**

ప్రకాశం జిల్లా ఓంగోలు లో డాక్టర్ డి. మోసెస్ నథానియల్ జన్మించారు. తండ్రి డి.టి. మోసెస్ నథానియల్, తల్లి సువర్ణ ఇద్దరూ ఉపాధాయవృత్తిలో ఉండేవారు. ఓంగోలులోని ఠాగూర్ ట్యుటేరియల్ కాలేజ్, టాగూర్ రెసిడెన్షియల్ స్కూల్ లో ప్రాథమిక విద్య అభ్యసించారు. మెట్రికులేషన్ ఆంధ్రాయూనివర్సిటిలో ఎంఎస్సీటెక్, పిహెచ్‌డి చదివారు. వీరితో పాటు మెసెస్ నథానియల్‌కు ఏడుగురు సోదరి, సోధరులు ఉన్నారు. వీరంతా ఏయూ చదివినవారే, సోదరులలో డిఎం రత్నశేఖర్ బి.ఇ ఎంస్సీ పిహెచ్‌డి ఏయూలో చేసారు .డి రవీంధ్రనాథ్ ఏయూ నుంచి ఎంఎస్సీ కాన్సాస్, యుఎస్ఎ నుంచి పిహెచ్‌డి చేసారు. డి.ఎం క్రిస్టోఫర్ ఏయూలో ఎంబిఎ చేసారు. డి.ఎం రాజశేఖర్ ఏయూ నుండి బిటెక్ అండ్ ఎంటెక్ చేసారు. సోదరీమణులు డి అరుణ, డి. కరుణ ఏయూలో ఎం.ఎస్సీ చేసారు.

### ఉద్యోగం



మెసెస్ నథానియల్ 1978 డిసెంబర్లో ఆయిల్ అండ్ గ్యాస్ నేచురల్ కమిషన్ తో పెట్రోలియం ఎక్స్‌ప్లోరేషన్ చేరారు. వివిధ విభాగాల్లో ఓఎన్‌జిసి ద్వారా సమగ్ర శిక్షణ ఏడాది పాటు గ్రాడ్యుయేట్ ట్రైనీ శిక్షణ ఇచ్చారు. చమురు, గ్యాస్ పై అవసరమైన దృక్పథాన్ని అందించి ఆయిల్ అండ్ గ్యాస్ పరిశ్రమ అన్వేషణ ఉత్పత్తి ప్రాధాన్యత పై పనిచేసారు. ఓఎన్‌జిసి జియో ఫిజిసిస్ట్ టు ఎక్స్‌ప్లోరేషన్ మేనేజర్ లో 27 సంవత్సరాలు పనిచేసారు. డెహ్రాడూన్, బరోడా, బోంబాయి, జోర్హాట్‌వంటి అనేక పని కేంద్రాలు రాజమండ్రి, చెన్నై తదనంతరం, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ లో వైస్ ప్రెసిడెంట్ ( ఎక్స్‌ప్లోరేషన్) లో 2005 నుంచి 13 వరకు చేసారు. అనంతరం 2014 నుంచి సలహాదారుగాను, కన్సల్టెంట్ గా అనేక కంపెనీలతో ఇండియా, అబ్రాడ్ పనిచేస్తున్నారు. భారతదేశ్‌లో ఇంకా కనుగుగోన్నడానికి హైడ్రోకార్బన్ లను నేట్ పెట్రోలియం డెవలప్ మెంట్ అండ్ రీసెర్చ్ అనే సంస్థను చేర్చారు. దేశ విదేశాల్లో సమర్పించబడిన అనేక సాంకేతిక కథనాలను రచించారు. సమావేశాలు, సింపోజియంలలో ఆహ్వానించబడ్డారు. కీ నోట్ చిరునామాలు అందించారు. 2011 యుఎస్ఎ లో సోసైటీ ఆఫ్ ఎక్స్ప్లోరేషన్ జియోఫిజిసిస్ట్స్ కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్ పోజిషన్, ఆహ్వానం మేరకు ప్రశంగించారు. 42 ఏళ్లు పాటు అన్వేషణ ప్రయాణంలో వివిధ ప్రదేశాలు పనిచేసి పలు విద్యా సంస్థలతో సన్నిహితంగా ఉన్నారు. విద్యార్థులకు పరిశ్రమ అనువర్తినా లను అందించడానికి భూకంప అన్వేషణ గురించి విద్యార్థులుకు నేర్పించారు. మద్రాస్ యూని వర్సిటి, అన్నా యూనివర్శిటి, బెంగళూ రు యూనివర్సిటి, ఐఐటి ముంబాయి, ఆంధ్రవిశ్వవిద్యా లయం డెల్టాస్టడీస్ తదితర వర్సిటిలు, సంస్థలు నిర్వహించిన వర్కుషాప్ ల్లో పాల్గోని ప్రశంగించారు. రెండు వేల సంవత్సరం నుంచి ఏయూ తో మరింత అనుబంధాలు కల్గి ఉన్నారు. భూగర్భశాస్త్రవిద్యార్థులకు భూకంప అన్వేషణపై పూర్తి రోజు వర్క్‌షాప్ అన్వేషణ సవాళ్లపై సింపోజియంలో భాగంగా ఈ ఏడాది అక్టోబర్‌లో హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ప్రశంగించారు. చమురు, వాయువులను కనుగోనడానికి ఉత్సాహపరిచే, ప్రేరేపించే గల పరిశ్రమ పద్దతులతో విద్యార్థులను పరిచయం చేయడానికి ఆసక్తిగా ఉన్నట్లు పేర్కోన్నారు.

### కుటుంబనేపధ్యం

డాక్టర్ మోజస్ నథానియల్, సతీమణి డాక్టర్ డి.ఎలిజబెత్ నెథానియల్ ముగ్గురు కుమార్తెలు, వీరంతా ఇంజనీరింగ్ విద్య చదివి యుఎస్ఎ వెళ్లారు. సంధ్యా ఐఐటి చికాగోలో చదివారు. విద్య



ఎం.ఎస్, ఐఎల్ఎల్ఐఓ యూనివర్సిటి, ఐశ్వర్య ఎం.ఎస్ యూనివర్సిటి ఆఫ్ మంద్రాస్, వీరంతా మంచి ఉద్యోగాలు సెటిల్ అయ్యారు.

### ఏయూ ఆచార్యులు సహాకారం మరువలేనిది

ఆంధ్రవిశ్వవిద్యా లయంలో చదివే సమయంలో విభాగానికి చెందిన ఆచార్యులు ప్రతిభ చాలా ఎక్కువగా ఉండేది. వారు చెప్పిన పాఠాలను అర్థం చేసుకునే విధంగా బోధన చేసే వారు. నాకు చిరస్మరణీయ అధ్యాపకులు ఆచార్య పి. సీతపతిరావు, ఆచార్య వి. భాస్కర్ రావు, ఆచార్య పి. రాజేంద్రప్రసాదరావు, చాలా ముఖ్యమైనవారు, ఆచార్య సీతపతి రావు ఆధ్వర్యంలో పరిశోధన చేసేందుకు అడ్మిసన్ లభించించి. మూడు నెలలు పరిశోదన తర్వాత ఉద్యోగం రావడంలో పిహెచ్‌డి ఆగిపోయింది.ఏయూ డెల్టాస్టడీస్‌లో పిహెచ్‌డి పూర్తిచేసాను.

### ఏయూ హాస్టల్లో

ఆంధ్రవిశ్వవిద్యాలయం లో చదివే సమయంలో హాస్టల్ ఉంటూ వి.ఎస్. కృష్ణా లైబ్రరీ లో పుస్తకాలు తీసుకును చదివే వారము. మా బ్యాచ్ లో చదివిన విద్యార్థులు అందరూ వెల్ సెటిల్డ్,హర్షవర్ధన, అశోకవర్ధన, శ్రీకృష్ణదేవరాయ హాస్టల్స్ లో ఉన్నాను. మంచి ఆరోగ్యకంమైన ఆహారం అందించే వారు.

### ఏయూ విద్యార్థులకు సందేశం

ఏయూ విద్యార్థుల ఆంగ్లంలో మంచి నైపుణ్యాలను పెంపోందించుకోవాలి. ఐటి నైపుణ్యాలను పెంచుకోవాలి, వారి సంబం ధిత పాఠ్యాంశంలో అభివృద్ధిని గ్రహించడానికి తప్పనిసరిగా జర్నల్ ను చూడాల్సిఉంటుంది. విద్యార్థులు వర్సిటిలో ఉన్న డాక్టర్ వి.ఎస్ కృష్ణాలైబ్రరరీని వినియోగించుకోవాలి. విద్యార్థులు నోటిఫికేషన్ ముందే ఉద్యోగపరీక్షలకు ప్రిపేర్ కావాలి.

### ఆంధ్రప్రదేశ్ లో ఆయిల్ నిక్షేపాలు చాలా ఎక్కువ

మన రాష్ట్రంలో ఉన్న ఆయిల్ నిక్షేపాలు చాలా ఎక్కువగా ఉన్నాయని, గోదావరి, డెల్టాబేషిన్ లో ఉన్న నిక్షేపాలు వెలికి తీసినట్లు ఇయితే మన చుట్టు ప్రక్కల ఉన్న కంపెనీలకు చాలా ఉపయోగపడతాయి. దేశంలో ఎక్కడా లేని ఆయిల్ సంపద గోధావరి డెల్టాలో ఉంది. ఏయూలో పరిశోధన ద్వారా చమురు కంపెనీలకు మార్గనిర్ధేశం చేయాలి.

# ప్రజల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యం బలోపేతం



▶▶ మొదటి పేజీ తరువాయి

ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.మన దేశంలో మేధస్సుకు కొదవ లేదని, దానిని గుర్తించి, ప్రోత్సహించడం ఎంతో అవసం˘మన్నారు. మనదేశ యువత అంతర్జాతీయ సంస్థలకు సిఈఓలుగా, కొన్ని దేశాలకు ప్రధానులుగా కూడా ఎదగడం నేడు మనం చూస్తున్నామన్నారు. యువతరం తమ జ్ఞానాన్ని పెంచుకోవ డానికి, అనంతరం దానిని ఇతరులతో పంచుకోవడానికి దృష్టిసారించాలన్నారు. శారీరకంగా దృఢంగా ఉంటే మానస ి కంగా దృఢంగా ఉంటడం సాధ్యపడు తుందన్నారు. మన మూలాలను ఎప్పుడూ మరచిపోరాదన్నారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ బాలయోగి శాంతస్వభావి అని, సముద్రమంత లోతు కలిగిన వ్యక్తి అని అన్నారు. ఆయన పేరుమీదుగా ధర్మనిధి ప్రసంగం ఏర్పాటు చేయడం, తొలి ప్రసంగాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అందించడం ఎంతో ప్రత్యేకమన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోను 2029 నాటికి 50 శాతానికి తీసుకువెళ్లడం లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా పూర్తి స్థాయిలో ఫీజు రీయింబ్స్‌మెంట్ వంటివి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలకు పెద్దపీట వేస్తూ యువతను ప్రోత్సహిస్తున్న విధానం వివరించారు. ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ చొరవతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం సాధ్యపడిందన్నారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, న్యాయకళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ తదితరులు, పెద్దసంఖ్యలో ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం తరపును ఎం.వెంకయ్య నాయుడుని సత్కరించారు.




## తెలుగు నాటక రంగం విశిష్టతపై ఆతిథేయ ఉపన్యాసం




**ఏయూ న్యూస్, అక్టోబర్ – నవంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగం విశిష్టత అనే అంశంపై ఆతిథేయ ఉపన్యాసం నిర్వహించబడింది. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల కళాకారులు, దర్శకులు, నాటక ప్రయోక్త నాటకాలపై శతాధిక గ్రంథాలు రచించిన కొత్తపల్లి బంగార రాజు (రారాజు ) ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగులో నాటక సాహిత్యం ప్రారంభమైనప్పుడు మొదట అనువాదనాటకాలు వచ్చినప్పటికీ తదనంతర కాలంలో స్వతంత్ర భావజాలంతో తనదైన శైలిలో తెలుగు వారికే సొంతమైన పద్యాన్ని భూమికగా తీసుకొని పద్యనాటకాలు వెలువడ్డాయన్నారు. తిరుపతి వేంకటకవులు భారతకథామృతాన్ని పద్యనాటకాలుగా మలచి సామాన్యుని ముంగిట నిలిపారన్నారు. నాటకంలో సంగీత మాధుర్యాన్ని ప్రవేశపెట్టిన ఘనత ధర్మవరం, కోలాచలం వంటి వారికే చెందిందన్నారు. సమాజంలో మూఢవిశ్వాసాలను, లంచగొండితనం, వేశ్యాలోలత్వం, కన్యాశుల్కం, వరవిక్రయంవంటి సాంఘీక సమస్యలను ఇతివృత్తాలుగా గ్రహించి గురజాడ వెంకటప్పారావు, కందుకూరి వీరేశలింగం పంతులు, కాళ్ళకూరి నారాయణ రావు వంటి నాటక కర్తలు సమాజ ఉద్ధరణకై పాటుపడ్డారనున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాటక సాహిత్యంలోనూ వస్తుతత్వంలోనూ మార్పు సంభవించాయన్నారు.ప్రజానాట్యమండలి వంటివి ప్రజలపక్షాన నిలబడి వీధి నాటకాలకు ప్రాధాన్యత ను ఇచ్చాయని చివరకు జానపద కళారూపాలను నాటకాలలో ప్రవేశపెట్టి సమకాలీన సామాజిక సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలా పాటుపడ్డాయన్నారు. పరిషత్ నాటక పోటీల రంగ ప్రవేశం తో సృజనశీలమైన నాటికలు వెలువడ్డాయని ప్రతి నాటిక ప్రజల జీవన చిత్రణను సందర్శించి వాటికి పరిస్కారమార్గాలను తెలియజేశామని నాటకం సాహిత్య చిత్ర శిల్పనాట్య కళల సమాహారమని అటువంటి కళలను బ్రతికించుకోవలసిన అవసరం నేటి సమాజం పై ఉందన్నారు ..ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు డాక్టర్ అయ్యగారి సీతారత్నం, డాక్టర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ, డాక్టర్ బూసి వెంకటస్వామి, డాక్టర్ కట్టెపోగు రత్నశేఖర్, డాక్టర్ పెండ్యాల లావణ్య, ఆతుకూరి వెంకటేశ్వర్లు(యోగి), పరిశోధక విద్యార్థులు,స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఈ వారం డాక్టరేట్లు

### కెమిస్ట్రీ విభాగంలో నాగరాజుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, అక్టోబర్–నవంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, కెమిస్ట్రీ విభాగంలో పరిశోధక విద్యార్థి చెరుకూరి నాగరాజుకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో నాగరాజుకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు. అదేవిధంగా ఆచార్యులు, పరిశోధకులు, అభినందనలు తెలిపారు.

### తెలుగు విభాగంలో అప్పలనాయుడుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, అక్టోబర్–నవంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగం పరిశోధక విద్యార్థి సూర అప్పల నాయుడుకు పీహెచ్‌డీ అవార్డు లభించింది. ఆచార్య నిమ్మ వెంకటరావు, డాక్టర్ షారోన్ రాజు పర్యవేక్షణలో జరిపిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందించి, అభినందించారు.

### ఇ.సి.ఇ లో రవికుమార్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, అక్టోబర్–నవంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో పరిశోధక విద్యార్థి చింతపల్లి రవికుమార్‌కు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

# భారత్‌తో ఆస్ట్రేలియా కు బలమైన దౌత్య సంబంధాలు




మొదటి పేజీ తరువాయి

భాగస్వామ్యంతో సహకారాన్ని బలోపేతం చేయడం -పరస్పరం మెరుగుపరచుకోవడం' అంశంపై నిర్వహించిన ప్యానల్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మేరిటైం బధ్రత, సహజ-మానవ ప్రమేయ విపత్తులు, పర్యావరణ మార్పులు, వాతావరణ మార్పులు అంచనా వేయడం తదితర అంశాలపై నిపుణులు చర్చించాల న్నారు. కాన్సులేట్ జనలర్ అద్యక్షతన జరిగిన ప్యానల్ చర్చలో చెన్నై సెంటర్ ఫర్ చైనా స్టడీస్ డైరెక్టర్ జనరల్ కమోడోర్ ఆర్.ఎస్ వాసన్, సీనియర్ రిసెర్చ్ ఎనలిస్ట్ బాలసుబ్రహ్మణియన్,కీల్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ మేరిటైం స్ట్రాటజీ అండ్ సెక్యూరిటీ ఫెలో జస్టిన్ బుర్కే, సిపిపిఆర్(కోచి) రీసెర్చర్ సుసాన్ కోషి, ఐఎంయు(చెన్నై) సిఓఇ కమోడోర్ కె.డి జోషి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఇండోపసిఫిక్ ఎండీవర్ కమాండర్ మాల్ వైజ్,రాయల్ ఆస్ట్రేలియన్ నేవీ కెప్టెన్ ఫిలిపా హే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ తరపున కాన్సుల్ జనరల్ సారా కిర్లేవ్‌ను సత్కరించారు.




# ఆంగ్లభాషను అందరికీ చేరువ చేస్తున్న ఏపీకి అభినందనలు



మొదటి పేజీ తరువాయి

క్రితం తాను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిశాన న్నారు. ఆంధ్ర విశ్వవిద్యా లయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వివరించారు. అమెరికా విశ్వవిద్యాలయా లతో అవగా హన ఒప్పందాలు చేసుకుని సంయుక్తంగా కోర్సుల నిర్వహణ దిశగా పని చేస్తున్నామన్నారు. ఏయూలోని ఇంక్యుబేషన్, స్టార్టప్‌లకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. స్టార్టప్ రంగంలో అమెరికా విశ్వవిద్యాలయాల విద్యార్థులతో, స్టార్టప్ సంస్థలతో కలసి పనిచేస్తామని వివరించారు. అమెరికన్ కార్నర్‌లో గత ఏడాది కాలంలో నిర్వహించిన కార్యక్రమాల సంచికను వీసీ బహూకరించారు. అనంతరం వర్సిటీ తరపున జెన్నిఫర్ లార్సన్‌ను సత్కరించారు. అనంతరం అమెరికన్ కార్నర్‌ను జెన్నిఫర్ లార్సన్ సందర్శించారు. గ్లోబల్ వర్చువల్‌స్కూల్ ఇంగ్లీష్ ప్రోగ్రాంలో భాగంగా ఆంగ్ల భాషలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఆమె ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమెరికాలో విదేశీ విద్య అవకాశాలు,ఎంపిక విధానం తదితర అంశాలపై ప్రశ్నలు అడిగి, సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, పబ్లిక్ డిప్లమసీ ఆఫీసర్ జోనాధన్ ఓర్, కల్చరల్ ఎఫైర్స్ స్పెషలిస్ట్ జోయ్ క్రిష్టోఫర్, ప్రిన్సిపాల్స్ కె.శ్రీనివాస రావు,వి.విజయలక్ష్మి ఎస్.కె భట్టి, టి.శోభశ్రీ, డీన్‌లు ఎన్.కిషోర్ బాబు, కె.బసవయ్య పాల్గొన్నారు.



# క్రికెట్‌లో మరింత ప్రతిభ సాధించాలి

## హైకోర్టు జడ్జి డివిఎస్‌స్ సోమయాజులు



**ఏయూ న్యూస్, (అక్టోబర్-నవంబర్):** దర్స్ అభినయ్ క్రికెట్‌లో మరింత ప్రతిభ సాదించి, ఉన్నత స్థానాలను అదిరోహించాలని హైకోర్టు జడ్జి డివిఎస్‌స్ సోమయాజులు అన్నారు. ఏయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిందీ విభాగం సెమినార్ హాల్లో పద్మభూషన్ డాక్టర్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అధ్యక్షతన యువ క్రికెటర్ దర్స్ అభినయ్ ఇంగ్లీష్ కౌంటీల్లో ప్రతిభ సాదించడం పట్ల జస్టిస్ సోమయాజులు క్రీడాకారుని అభినందించి సత్కరిం చారు. అనంతరం మాట్లాడుతూ యువ క్రీడాకారుడు దర్స్ ఆల్ రౌండ్ ప్రతిభ ప్రదర్సించడం మామూలు విషయం కాదన్నారు. ప్రస్తుతం ప్రస్తుతం క్రికెట్‌లో మంచి పోటీ ఉంద న్నారు. వీటిని అదిగ మించి ప్రతిభ సాధించడం గొప్పవిషయం విషయం గా పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ నగరానికి చెందిన అభినయ్ 17 ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్లో రాణించడం అనందంగా ఉందన్నారు. యువ లెగ్ స్పిన్నర్ దర్స్ అభినయ్ ఇంగ్లీష్ కౌంటీల్లో ప్రతిభ సాదించడం చాలా మంచి పరిణామంగా పేర్కొన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ అభినయ్ దర్స్ మంచి భవిష్యత్తు ఉందని ఓ ఇన్నింగ్స్ లో పది కి పది వికెట్లు మిడిలెక్స్ క్రికెట్ కౌంటీ లీగ్ రెండో ఎలెవన్ మూడో డివిజన్‌లో హెడ్ స్టోన్ మ్యానర్ సీసీ తరపు ఆడే అవకాశం దక్తించుకున్నా రన్నారు. 11 మ్యాచ్ లల్లో 302 పరుగులు చేసి 24 వికెట్లు తీసారాన్నరు. అందులోనూ ప్రధమ మ్యాచ్‌లో ఏకంగా పది వికెట్లు తీసి సంచలనం సృష్టించాంన్నారు. సౌత్ గేట్ సీసీతో మ్యాచ్ లోనే నలుగురు బ్యాటర్లను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్న అతను ముగ్గురిని బౌల్డ్ చేసాడన్నారు. మరో ముగ్గురిని క్యాచౌట్ల ద్వారా వెనక్కి పంపాడని తెలిపారు. లెగ్ బ్రేక్ గుగ్లీలతో వికెట్లు సాధించినట్లు తెలిపారు. బ్యాటింగ్ లోను 37 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా దర్స్ నిలిచారన్నారు. దర్స్ అసాధారణ ప్రదర్శన చేసినప్పటికీ మిగతా బ్యాట్స్‌మెన్స్ విఫలం అవ్వడంతో ఈ మ్యాచ్ లో 69 పరుగులు తేడా ఓటమి చవి చూసాంన్నారు. మ్యాచ్ ల్లో దర్స్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో సత్తా చాటాడన్నారు. లోకనాయక్ ఫౌండేషన్ కార్యదర్శి బాబయ్య, దర్స్ పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో డాక్టర్ ఎల్.బి. కాలేజి విద్యార్థుల ప్రతిభ



**ఏయూ న్యూస్, (అక్టోబర్-నవంబర్):** అక్టోబర్ 29 విశాఖ ఉమెన్స్ డిగ్రీ కళాశాల వారు నిర్వహించిన ఆంధ్ర యూనివర్సిటీ ఇంటర్ కాలేజీఎట్ కమ్ యూనివర్సిటీ సెలక్షన్స్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు ECE 3rd year బిందు, CSE 2nd year పావని, CSE 2nd year తేజస్వి తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి మధు కుమార్ గారు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి దీపక్ చౌదరి,మేజర్ టి బ్రహ్మానందరెడ్డి, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ వై శ్రీనివాసరావు ఫిజికల్ డైరెక్టర్ యు గంగాభవాని విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**ఏయూ న్యూస్, (అక్టోబర్-నవంబర్):** విశ్వ కళాపరిషత్ విద్యా విభాగంలో ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ప్రొఫెసర్ టి. షారోన్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పతనాన్ని, ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమం లో విద్యా విభాగం ఆచార్యులు డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాష్, డాక్టర్ ఆలి, డాక్టర్ రాము, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ ఎస్.రాజు, హేమలత, డాక్టర్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వ్యకృత్వ పోటీలు నిర్వహించారు.

# సామాజిక భావోద్వేగ నైపుణ్యాల పై అవగాహన సదస్సు




**ఏయూ న్యూస్, (అక్టోబర్ - నవంబర్)** :ఆధ్వర్యంలో సామాజిక భావోద్వేగ నైపుణ్యాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాయత్రి విద్యా పరిషత్ మెడికల్ కళాశాల నుంచి డాక్టర్ శ్రావణి గడ్డి పాటి గారు పాల్గొన్నారు. డాక్టర్ శ్రావణి గారు మాట్లాడుతూ ఈమధ్య విద్యార్థులు మరియు ప్రజలు ఎక్కువమంది రక్త లేమితో ఇబ్బంది పడుతున్నారని వారందరూ తప్పని సరిగా పౌష్టికాహార విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీమతి శ్రీ కళ్యాణి (గాయత్రి విద్యా పరిషత్ మెడికల్ కళాశాల) నుంచి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ యొక్క మానసిక స్థితి సరిగ్గా ఉంచుకోవాలని లేనిచో ఏ పని సక్రమంగా చేయలేమని తెలియజేశారు. అనంతరం కళాశా ల విద్యార్థులకు సందేహాలను నివృత్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ సత్య శ్రీ గారు, సెక్రటరీ రాజకుమారి గారు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర గారు, డైరెక్టర్ ప్రొఫెసర్ జి .శ్రీనివాసరావు గారు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## హృదయాన్ని కదిలించే
# ప్రతి సినిమా గొప్పదే

### సినీ గీత రచయిత భువనచంద్ర




**ఏయూ న్యూస్, (అక్టోబర్ – నవంబర్) :** హృదయాన్ని కలిదించే ప్రతీ సినిమా గొప్పదేనని సినీ గీతరచయిత భువనచంద్ర అన్నారు. అక్టోబర్ 31న ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా భువనచంద్రను ఏయూ తరపున వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు. అనంతరం వైజాగ్ ఫిలిం సొసైటీ ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించి న కార్యక్రమంలో భువనచంద్ర పాల్గొన్నారు. సమాజాన్ని ప్రతిబింబించేది సినిమా అని, సమాజం ఎలా ఉండాలో తెలిపేవి ఇతిహాసాలన్నారు. పద సంపద పెరగాలంటే ఎక్కువగా పుస్తకాలు చదవా లని సూచించారు. సాధనతో ఏదయినా సాధించగలమన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్‌డిసి సెంటర్ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్, హిందీ విభాగాది ,పతి ఆచార్య ఎన్.సత్యనారాయణ, విఎఫ్ఎస్ కార్యదర్శి నరవ పక్రాష రావు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనులు నిర్వహించాలి

**● ఏయూ అధికారులతో భేటీ అయిన జీవీఎంసీ కమీషనర్ ● వివిధ శాఖల సిబ్బందికి దిశానిర్దేశం**





**ఏయూ న్యూస్, (అక్టోబర్ – నవంబర్) :** భారత ప్రధానమంత్రి విశాఖ నగర పర్యటనకు అనుగుణంగా అవసరమైన పనులను సకాలంలో పూర్తిచేసే దిశగా పనిచేయాలని జీవీఎంసీ కమీషనర్ పి. రాజ బాబు అన్నారు. కార్యక్రమ ఏర్పాట్లు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చేస్తే ఇది సాధ్యపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. నవంబర్ 3న ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ముందుగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆయన భేటీ అయ్యారు. ఏయూ పూర్వ విద్యార్థి అయిన రాజ బాబును ఏయూ వీసీ పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం ఏయూ పాలక




మండలి సమావేశ మందరింలో పోలీసు, జీవీఎంసీ, ఆర్ అండ్ బి, విద్యుత్, ఏయూ విభాగాధిపతులతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో ఏయూలో జరిగే బహిరంగ సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం, రహదారులు, మైదానాలు సిద్ధం చేయడం, విద్యుత్, రహదారులు, పారిశుధ్య నిర్వహణ, పార్కింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. వివిధ శాఖల సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, ఏయూ చీఫ్ ఇంజనీర్ ఆర్.శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానాన్ని నిత్యజీవితంలో అన్వయించాలి

### యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా విల్మింగ్టన్ చాన్సలర్ ఆశ్వని వోలిటి
### ఏయూ ను సంర్శించిన అమెరికా వర్సిటీ ప్రతినిధులు



**ఏయూ న్యూస్, (అక్టోబర్ – నవంబర్) :** తరగతిగదిలో పొందిన జ్ఞానాన్ని నిత్య జీవితంలో అణ్వయించడం ఎంతో అవసరమని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా విల్మింగ్టన్ చాన్సలర్ డాక్టర్ ఆశ్వని కె వోలిటి అన్నారు. శుక్రవారం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి, వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆత్మీయంగా భేటీ అయ్యారు. ఏయూ పూర్వ విద్యార్థి అశ్వని వోలేటి అమెరికాలో ప్రముఖ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా నియమితులు కావడం పట్ల వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేసి, సత్కరించారు. అనంతరం పాలక మండలి సమావేశ మందిరంలో రెండు విశ్వవిద్యాలయాల ప్రతినిధుల బృందం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అశ్వని వోలేటి మాట్లాడుతూ జ్ఞానాన్ని అనువర్తింపచేయడం ఎంతో అవసరమని, ఏయూ ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తోందన్నారు. స్టార్టప్, ఇంక్యుబేషన్‌లు ఈ కోవకు చెందుతాయన్నారు. యువతను ఉపాధి కల్పించే స్థాయికి తీర్చిదిద్దడంలో ఏయూ ప్రయత్నాలు సఫలం కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఏయూ అనుసరిస్తున్న విధానాలు ఇతర విశ్వవిద్యాలయాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. నూతన విద్యా విధానం బాగుందన్నారు. భవిష్యత్తులో ఫార్మశీ, హెల్త్‌కేర్ అడ్మినిస్ట్రేషన్, కంప్యూటర్ సైన్స్, ఫిన్‌టెక్ రంగాలలో కలసి పనిచేసే దిశగా ఆలోచన చేయాలని ఆహ్వానించారు.ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ యువత శక్తిని సద్వినియోగం చేస్తూ వారిని తీర్చిదిద్దే కార్యక్రమాలను చేస్తున్న విధానం, ఇంక్యుబేషన్ సెంటర్ పనితీరు వివరించారు. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తారని, విద్యార్థుల ఫీజులు సైతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి ఉన్నత విద్యను ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలిగా డీన్ డాక్టర్ రోబర్ట్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ చైర్ హెన్రీ, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ కె.శ్రీనివాస రావు, పేరి శ్రీనివాస రావు,ఆచార్య జ్ఞానమణి, డీన్‌లు కె.బసవయ్య,ఇ.ఎన్ ధనుంజయ రావు, టి.షారోన్ రాజు, డాక్టర్ హెచ్.పురుషోత్తం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్‌తో
# ఆంధ్రా యూనివర్సిటీ ఎంఓయూ

**ఏయూ న్యూస్, (అక్టోబర్ – నవంబర్) :** ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంటుతో పలు అంశా లకు సంబంధించి ఆంధ్రా యూనివర్సిటీ ఒప్పందం కుదు ర్చుకుంది. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, విశ్వవిద్యాల యం తన పరిశోధన మరియు విద్యా కార్యక్రమాలను జాతీయ మరియు అంతర్జాతీయంగా సమాజంలోని వర్గాలకు విస్తరించడానికి పరిశ్రమ మరియు ప్రభుత్వేతర సంస్థలతో సహకరిస్తుందన్నారు. ఇన్‌స్టిట్యూట్ మరియు యూనివర్శిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, స్థానిక స్వయం ప్రభుత్వ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్, ఫుడ్ సైన్స్ అండ్ ప్రాసెసింగ్, జిఐఎస్, రిమోట్ సెన్సింగ్‌పై డిప్లొమా కోర్సులను ఆఫర్ చేస్తుందని చెప్పారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జైరాజ్ ఫాటక్ మాట్లాడుతూ, ఈ సంస్థకు భారతదేశం అంతటా సహకారాలు ఉన్నాయన్నారు. ఈ సంస్థ 1926లో ముంబైలో స్థాపించబడిందని తెలిపారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణ మోహన్, గాంధీయన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ, ఓఎస్‌డీ ఎ.ఎన్ శెట్టి, ఇనిస్టిట్యూట్ రీజినల్ డైరెక్టం బెరేందర్ సింగ్ ఫర్త్యాల్ తదితరులు పాల్గొన్నారు. ఏయూ వీసీ ఆచార్య పీవీజీడి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఇనిస్ట్యూట్ ప్రతినిధులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.










# దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్

## దేశం కోసం యువతరం పనిచేయాలి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, (అక్టోబర్ – నవంబర్) :** దేశ ఐక్యతకు ప్రతీకగా సర్దార్ వల్లభాయ్ పటేల్ నిలుస్తారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం పటేల్ జయంతిని పురస్కరించు జబకుని జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఏయూలో ఘనంగా నిర్వహించారు. న్యాయ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రదర్శనను ప్రారంభించి, తిలకించారు. అనంతరం విద్యార్థులతో కలసి ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు నిర్వహించిన ఐక్యతా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్.హరనాథ్, ప్రిన్సిపాల్స్ ఆచార్య వి.విజయలక్ష్మి, టి.శోభశ్రీ, ఆచార్యులు ఎస్.ఏ.డి పాల్, కె.బసవయ్య, మునిస్వామి, సీతా మాణిక్యం, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

## ఆదివాసీల పోరాటం నిరుపమానం
## ఏయూ వైస్ ఛాన్సలర్
## ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




**ఏయూ న్యూస్, అక్టోబర్ – నవంబర్) :** స్వాతంత్ర్య సముపార్జనకు ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో నేషనల్ కమీషన్ ఫర్ ట్రైబల్ వెల్ఫేర్, ఆంధ్రవిశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న 'స్వాతంత్ర్య పోరాటంలో ఆదివాసి యోధులు' కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల పోరాటం నిరుపమానమన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల స్ఫూర్తిని స్వీకరిస్తూ నేటి తరం యువత దేశంకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్సిఎస్టి సలహాదారు ముకేష్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కృషిఫలితంగా స్వాతంత్ర్యం లభించిందన్నారు. జాతీయ ఎస్టీ కమీషన్కు విశిష్ట అధికారాలు ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తంగా ఆరు ప్రాంతీయ కేంద్రాలను కలిగి ఉందన్నారు. ఎన్సిఎస్టి కార్యవర్గం, విధులు, బాధ్యతలను వివరించారు. సామాజిక వేత్త ఎన్.సన్యాసి నాయుడు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఆదివాసీ వీరుల జీవిత గాధలను వివరించారు. కన్వీనర్ ఆచార్య పి.వి లక్ష్మీ నారాయణ కార్యక్రమానికి స్వాగతం పలికారు. కార్యక్రమం లో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ఆదివాసీ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో వీరమరణం పొందిన ఆదివాసీ వీరుల జీవిత గాధలతో తీర్చి దిద్దిన పోస్టర్లను సభావేదికవద్ద ప్రదర్శించారు.



# మూల్యాంకన కేంద్రాన్ని సందర్శించిన ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్



**ఏయూ న్యూస్, అక్టోబర్ – నవంబర్) :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కేంద్రీకృత మూల్యాంకన కేంద్రాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణ మోహన్ ఆకస్మికంగా సందర్శించారు. మూల్యాంకనం జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. నాణ్యతలో రాజీ లేకుండా మూల్యాంకన ప్రక్రియ జరగాలని సంబంధిత అధికారులకు సూచించారు. మూల్యాంకన ప్రక్రియలో భాగస్వాములైన అధ్యాపకులతో రిజిస్ట్రార్ మాట్లాడారు. వారి నుంచి పలు సూచనలను ఆయన తీసుకున్నారు. కేంద్రంలో మరిన్ని మౌలిక వసతులను కల్పిస్తామని రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ అన్నారు.

# పి.జి. విద్యార్థులకు ఐ.పి.ఆర్. కోర్సులు ప్రారంభం




**ఏయూ న్యూస్, (అక్టోబర్ – నవంబర్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కళాశాలల్లో చదువుతున్న పీజీ విద్యార్థులకు మేధోహక్కులను కోర్సుగా అందిస్తోంది. విద్యార్థులకు తమ మూడవ సెమిస్టర్లో అందించడం జరుగుతోంది. ఏయూ ఆర్ట్స్, కామర్స్ కళాశాలలోని 19 విభాగాలకు, సైన్స్ టెక్నాలజీ కళాశాల పరిధిలోని 20 విభాగాలలో ఈ కోర్సును అందిస్తున్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, రెక్టార్ ఆచార్య కె.సమతలు సంయుక్తంగా వర్చువల్ విధానంలో కోర్సు తరగతులను ప్రారంభించారు. ఆన్లైన్ తరగతులకు రెండువేల మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కోర్సును ఏయూకు అనుబంధంగా పని చేస్తున్న డాక్టర్ వి.ఎస్ కృష్ణ కళాశాల పీజీ విద్యార్థులకు సైతం అందించడం జరుగుతోంది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ సమాజ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మేధోహక్కులు ఉపకరిస్తాయన్నారు. ఇటువంటి కోర్సులను అందించడంలో ఏయూ ముందంజలో నిలుస్తోందన్నారు. ఐపిఆర్పై అవగాహన, దాఖలు చేయడం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన అందిస్తుందన్నారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ విద్యార్థులు మేధో హక్కులపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ క్రెడిట్ కోర్సుగా దీనిని అన్ని విభాగాలకు అందించడం జరుగుతోందన్నారు. మూక్స్ విధానంలో సైతం ఈ కోర్సును అందిస్తున్నామన్నారు. కోర్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏయూ అనుబంధ కళాశాలల విద్యార్థులు సైతం ఈ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన రిజిస్ట్రార్



**ఏయూ న్యూస్, (అక్టోబర్– నవంబర్) :** నవంబర్ 11న జాతీయ విద్యాదినం పురస్కరించుకొని భారతరత్న మౌలానా అబుల్ కలామ్ అజాద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీలను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 32 క్రికెట్ జట్లు ఈ పోటీల్లో పాల్గొనడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఖాజా రహీమ్ తదితరులు పాల్గొన్నారు.











## బీచ్‌రోడ్డులో ఫిట్ ఇండియా ఫ్లాగ్ రన్

**ఏయూ న్యూస్, (అక్టోబర్ – నవంబర్) :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జన్మదిన సందర్భంగా ఫిట్ ఇండియాఫ్లాగ్ రన్ ఆంధ్రవిశ్వవిద్యాలయం, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, వివిధ క్రీడా సంస్థలు సంయుక్తంగా నిర్వహించారు. నవంబర్ 3 న ఫిట్ ఇండియా ఫ్లాగ్ రన్ బీచ్ రోడ్డు కాళీమాత టెంపుల్ నుంచి వై.ఎం.సి.ఎ వరకు నిర్వహించింది.ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ విశ్వనాథన్ హాజరై ముందుగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జాతీయ జండా ఊపి రన్ ప్రారంబించారు. విద్యార్థులు, ఉద్యోగులు, క్రీడాకారులు, క్రీడా సంస్థల ప్రతినిధులు, కోచ్‌లు, రన్ లో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, అర్జున అవార్డు గ్రహీత ఎస్.జయరామ్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి పి.నాగేశ్వరరావు, వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.సూర్యనారాయణ, క్రీడాసంస్థ కోచ్‌లు,ఏయూ ఎంపిఇడి విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# రోలర్ స్కేటింగ్‌లో ఎల్‌బి కాలేజి విద్యార్థుల ప్రతిభ



**ఏయూ న్యూస్, అక్టోబర్ – నవంబర్ :** అక్టోబర్ 31న ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ వారు 34వ ఏపీ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలను బి ఆర్ టి ఎస్ రోడ్డు సింహాచలంలో నిర్వహించారు. ఈ పోటీలలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలకు చెందిన బీఎస్సీ ఫిజిక్స్ ప్రథమ సంవత్సరం చదువుతున్న సిహెచ్.పవన్ కార్తికేయ ఇన్ లైన్ ఆల్పైన్ ఈవెంట్లో స్వర్ణ పతకాన్ని,ఇన్ లైన్ డౌన్ హిల్ ఈవెంట్లో రజత పతకాన్ని సాధించాడు. బీఎస్సీ స్టాటస్టిక్స్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎం.లక్ష్మితా రెడ్డి ఇన్ లైన్ ఆల్పైన్ ఈవెంట్లో రజత పతకాన్ని,ఇన్ లైన్ డౌన్ హిల్ ఈవెంట్లో రజత పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి మధు కుమార్ గారు విద్యార్థులను అభినందించి మరిన్ని పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఎస్ కె చక్రవర్తి,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ శ్రీకాంత్, మేజర్ టి. బ్రహ్మానందరెడ్డి, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ వై. శ్రీనివాసరావు,ఫిజికల్ డైరెక్టర్ యు. గంగాభవాని పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## జిఐఎస్ పోస్టర్ ఆవిష్కరించిన

# వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



ఏయూ న్యూస్ అక్టోబర్ – నవంబర్ : ప్రపంచ జిఐఎస్ దినోత్సవం పురుస్కరించుకొని ఆంధ్రా యూనివర్సిటీ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ జియో విభాగం జిఐఎస్ ఫర్ గ్రీన్ లైఫ్ అనే దీనితో జి.ఐ.ఎస్ వారోత్సవాలను జరుపుకుంటుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అక్టోబర్ 5న తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జి. ఐ.ఎస్ డే గురించి, ఇంజినీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ పేరి శ్రీనివాస రావు వివరించారు. జి.ఐ.ఎస్ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులు తమ అద్భుతమైన పనిని పంచుకోవడానికి అద్భుతమైన అవకాశం. కోవిడ్-19 నుంచి వాతావరణ మార్పుల వరకూ అపూర్వమైన సవాళ్లను పరిష్కరించడంలో బౌగోళిక విధానాన్ని తీసుకోవడానికి జి.ఐ.ఎస్ సాంకేతికతను ఉపయోగిసు_్తన్నారు. ఈ విభాగంలో ప్రముఖుల వ్యక్తుల నుంచి నిపుణుల ఉపన్యాసాలతో పాటు, మ్యాప్ మేకింగ్, వ్యాసరచన పోటీలు, వ్యకృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య వజీర్ మహమ్మద్, ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఆచార్య ఎన్. విక్టర్ బాబు, పరిశోధకులు పాల్గొన్నారు.







## పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకి ఘన స్వాగతం

**ఏయూ న్యూస్, అక్టోబర్ – నవంబర్ :** నగర పర్యటనకు విచ్చేసిన పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ని మర్యాద౼పూర్వకంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య కే సమత, రిజిస్టర్ ఆచార్య వి కృష్ణమోహన్, ఏయూ హిందీ విభాగం విశిష్ట ఆచార్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచమ్ అందజేసి పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆంధ్రవిశ్వవిద్యా లయంలో జరుగుతున్న పలు అబివృద్ధి కార్యక్రమాల ప్రగతిని వెంకయ్యనాయుడు వారికి వివరించారు. విశ్వవిద్యాలయంలో నవంబర్ 2న డాక్టర్ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించే గంటి మోహనచంద్ర బాలయోగి, ధర్మనిధి ప్రసంగంలో పూర్వ భారత ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు "పార్లమెంటరీ ప్రజాస్వా మ్యం" అనే అంశంపై ప్రసంగి స్తారు. ఈ కార్యక్రమానికి ఆయన ను వర్సిటీ తరపున అధికారులు ఆహ్వానించారు.



# ఉత్సాహంగా... ఉల్లాసంగా..!

## కోదండ రామయ్య మెమోరియల్ జిల్లా స్థాయి పురుషుల, మహిళల వాలీబాల్ టోర్నమెంట్

## సిల్వర్ జూబ్లీ క్రీడా మైదానంలో మూడు రోజులు జరిగిన పోటీలు

## విజేతలకు బహుమతులు అందజేసిన వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి





**ఏయూ న్యూస్, అక్టోబర్ – నవంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం సిల్వర్ జూబ్లీ క్రీడా మైదానంలో మూడు రోజుల నుంచి జరుగు తున్న కోదండ రామ య్య మెమోరియల్ పురు షుల, మహిళల వాలీబాల్ టోర్నమెంట్ అక్టోబర్ 30తో ముగిసింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. విజేతలకు బహు మతులు అందజేశారు. ప్రథమ స్థానంలో ఏయూ మన్మథరావు మెమోరియల్ క్లబ్, ద్వితీయ స్థానంలో విశాఖపట్నం సీనియర్ డిస్ట్రిక్ట్ జట్టు నిలిచాయి. మహిళల విభాగంలో విశాఖ సీనియర్ మహిళా జట్టు ప్రథమ స్థానంలోనూ, విశాఖ జూనియర్ జట్టు ద్వితీయ స్థానంలోనూ నిలిచాయి. అనంతరం ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులను అభినందించా రు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్.విజయమోహన్, ఒలింపియన్ ఎం.వి. మాణిక్యాలు, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రసాద్, టోర్నీ నిర్వహకులు శ్రీధర్, కోచ్ శివాజి రాజ్, డాక్టర్ ఫణీంద్ర, పూర్వ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ పి.ఆర్ నారాయణ స్వామి, సుధాకర్‌రెడ్డి, ప్రభాకరం రాజు, నరీంద్ర రెడ్డి, బి. వెంకటరమణ, డాక్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.


































# మెరుగైన నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు విస్తృతం

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె. రామమోహన్‌రావు



ఏయూ న్యూస్, (అక్టోబర్ - నవంబర్) : విద్యార్థులకు ప్రత్యక్ష జ్ఞానం, మెరుగైన నైపున్యాలు అందించడం వలన ఉపాధి అవకాశాలు విస్తృతం అవుతాయని ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ఆచార్య కె.రామ మోహన రావు అన్నారు. శనివారం ఉదయం ఎన్ఇపి 2020 ఇంప్లిమెంటేషన్ స్ట్రాటజీస్ ఫర్ క్వాలిటీ ఎన్‌హాన్స్‌మెంట్ అంశంపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దీనిని కార్యరూపంలో చూపుతూ 10 నెలల ఇంటర్న్‌షిప్‌ను అందిస్తున్న విధానం వివరించారు. అనుబంధ కళాశాలలు నాక్ గుర్తింపును పొందే విధానం వివరించారు. దీనిపై కళాశాలలకు అనేక అపోహలు, సందేహాలు ఉన్నాయనే అంశాన్ని ప్రస్తావిస్తూ వాటిని నివృత్తి చేశారు. కళాశాల కు అవసరమైన భవనం, తరగతిగదులు, మౌళిక వసతులు ఉన్న కళాశాలలు దరఖాస్తు చేసుకో వచ్చునన్నారు. అదే సమయంలో బోధన సిబ్బంది అంశంలో సైతం ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. కరికులం అమలు చేసే బోధన సిబ్బంది ఉన్న ప్రతీ కళాశాల నాక్ గుర్తింపుకు వెళ్లవచ్చునన్నారు. ఐదేళ్ల కాలానికి నాక్ గుర్తింపును పొందే అవకాశాన్ని సద్విని యోగం చేసుకునే విధానాలను వివరించారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ప్రతీ అనుబంధ కళాశాల త్వరలో నాక్ గుర్తింపుపు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ గ్లోబల్ మార్కె ట్‌కు ఉపయుక్తంగా యువతను తయారు చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. టెక్నాలజీని విద్యలో మిళితం చేయాలని సూచించారు. వివిధ ర్యాంకింగ్ సంస్థలకు అందించే సమాచారంలో స్పష్టత, ఖచ్చితత్వం కలిగి ఉండాలన్నారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ అందరికీ నాణ్యమైన విద్యను అందించడం నూతన విద్య విధానం 2020 లక్ష్యమన్నారు. నాలెడ్జ్ సూపర్ పవర్‌గా భారత్ నిలుస్తుందన్నారు. నాక్ గుర్తింపు నాణ్యతకు చిహ్నంగా నిలుస్తుందనే విషయం గుర్తించాలన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ లెవెల్ నాక్ చైర్మన్ ఆచార్య కె.రాంజీ, ఆచార్య పి.సునీత, ఆచార్య కె.సీతామాణిక్యం తదితరులు ప్రసంగించారు.






# ఆస్ట్రేలియా నేవీ షిప్పును సందర్శించిన ఏయూ అధికారులు




ఏయూ న్యూస్, (అక్టోబర్ - నవంబర్) : విశాఖపట్నంలో తూర్పు నావికాదళ తీరానికి డార్విన్ నుంచి బయలు దేరిన రాయల్ ఆస్ట్రేలియా నేవీ షిప్‌లు హెచ్‌ఎంఎఎస్ ఆడి లైడ్, ఆంజాక్ అక్టోబర్ 30న ఇండో పసిపిక్ ఎండీవర్ 2022(ఐపిఇ-22) వ్యాయామం కోసం విశాఖపట్నం చేరుకున్నాయి. ఈ మేరకు ఈషిప్పును ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, ఈసీ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ ఇతర యూనివర్సిటీ అధికారులు హెచ్‌ఎం ఎఎస్ ఆడిలైడ్‌లో రిసెప్షన్ ఆస్ట్రేలియన్ ఫ్లాగ్ షిప్ రీజనల్ ఎంగేజి మెంట్ యాక్టవిటీలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నేవీ అధికారులు షిప్ గురించి అధికారు లకు వివరించారు. రాయల్ ఆస్ట్రేలియన్ నేవీ కోసం నిర్మించిన అతి పెద్ద నౌకలలో ఇది ఒకటి. 230 మీటర్ల పొడవైన ల్యాండింగ్, హెలికాప్టర్ డాక్ (ఎల్‌హెచ్‌డి) హెచ్‌ఎం ఎఎస్ ఆడిలైడ్‌లో 8 నౌకల ద్వారా ప్రయాణించే హెలికాప్టర్‌లు 543 మంది సిబ్బంది ఉన్నారు.











# నాడు - నేడు







## నాడు - నేడులో హాస్టల్‌కు నూతన శోభ

**పది రోజుల్లో హాస్టల్ గదులు అందుబాటు**

**పనులు పరిశీలించిన చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్.విజయమోహన్**

ఏయూ న్యూస్, అక్టోబర్ - నవంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం శాతవాహన, నాగార్జున హాస్టళ్ల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నాడు - నేడులో ఈ హాస్టళ్ల అభివృద్ధి చేయడంతో నూతన శోభ సంతరించుకున్నాయి. నవంబర్ 1న శాతవాహన, నాగార్జున హాస్టల్ పనులను ఏయూ చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్. విజయమోహన్, ఏయూ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ అధికారి ఎం.వి.ఎస్ ప్రభాకర్, పరిశీలించారు. ముందుగా నాగార్జున హాస్టల్ పనులను పరిశీలించగా పెయింటింగ్ వర్క్ చేస్తున్నారు. వారం రోజుల్లో ఈ పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు చీఫ్ వార్డెన్ సూచించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఇప్పటికే పలు మార్లు వసతి గృహాలను సందర్శించి పనులు ప్రగతిని పరిశీలించారు. పనులు వేగవంతం చేసి, తొందరగా అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ నెపథ్యంలో పనులు పర్యవేక్షణ చేయాలని వీసీ సూచనల మేరకు చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్. విజయమోహన్ పనులు పరిశీలించారు. అనంతరం శాతవాహన వసతి గృహాలను పరిశీలించారు. ఈ వసతి గృహంలో పనులు 80 శాతం పూర్తయ్యాయి. మిగతా పనులు పది రోజుల్లో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. విద్యార్థులు గదులు ఇప్పటికే పెయింటింగ్‌లు, డోర్ రిపేర్‌లు, ఫ్లోరింగ్ పూర్తయినప్పటికీ ఇంకా ఎలక్ట్రికల్ వర్క్ మిగిలి ఉంది. ఈ పనులు కూడా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులు చీఫ్ వార్డెన్ తెలిపారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న షెడ్, వంట గదుల్లో అదనంగా మరో రెండు గ్యాస్, పొయ్యిల ఏర్పాటు చేసి, రిపేర్లు పూర్తి చేశారు. అలాగే గ్యాస్ వెళ్లే గొట్టాలు రిపేర్ పూర్తి చేయాలని తెలిపారు. డైనింగ్ హాల్ పూర్తి చేసినప్పటికీ వాటికి తుది మెరుగులు దిద్దాలని, ఇంజినీరింగ్ అధికారి ప్రభాకర్ మేస్త్రీలకు సూచించారు. అలాగే వాటర్ అందుబాటులో ఉండే విదంగా ప్రత్యే సదుపాయాలు కల్పించారు. ఇక్కడ కూడా ఎలక్ట్రికల్ ఫైరింగ్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. గోడలకు వైట్ వాష్ వేసినప్పటికీ మరో సారి సెకండ్ కోటింగ్ వేయాలని సూచించారు. త్వరలో వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి పరిశీలిస్తారని పది రోజుల్లో పనులు పూర్తి చేయాలని చీఫ్ వార్డెన్ తెలిపారు.













